# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 352 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.25.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## పహల్ ల్గాం టెర్రర్ ఉగ్రవాదులతో పోరాడిన ఒక్కే ఒక్కడు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24 నగర్, ఏప్రిల్ 24 జమ్మూ కశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగపడగా.. పర్యాటకులంతా భయంతో పరుగులు తీశారు. కానీ ఒక్కరు మాత్రం.. ఉగ్రవాదులను ధైర్యంతో ఎదుర్కొన్నాడు. అంతేకాదు.. ఓ ఉగ్రవాది చేతిలోని తుపాకీని లాక్కొనే ప్రయత్నం చేశాడు. ఆ క్రమంలో అతడు సైతం ప్రాణాలు కోల్పోయాడు. అతడి పేరు. సయ్యద్ అదిల్ హుస్సేన్ షా. పహల్గాంలో గడ్డి మైదానానికి తన గుర్రంపై పర్యాటకులను చేరవేస్తాడు. ఆ క్రమంలో మంగళవారం పర్యాటకులను సయ్యద్ అదిల్ హుస్సేన్ షా తీసుకు వచ్చాడు. అతడిని రక్షించే ప్రయత్నంలో సయ్యద్ ప్రాణాలను కోల్పోయాడు. అయితే ఈ ఉగ్రవాదుల దాడిలో మొత్తం 28 మంది మరణించారు. వీరిలో ఇద్దరు విదేశీయులు కాగా.. 25 మంది దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు. కానీ ఒకే ఒక్క స్థానికుడు మాత్రం సయ్యద్ అదిల్ హుస్సేన్ షా మాత్రమే. అయిత అతడి కుటుంనికి అదిల్ షానే జీవనాధారం. అతడి తల్లిదండ్రులతో పాటు భార్య పిల్లలు ఉన్నారు. అదిల్ షా మరణంతో.. ఆ కుటుంబం కన్నీరు మున్నీరవుతోంది. న్యాయం చేయాలని ఆ కుటుంబం ప్రభుత్వాన్ని కోరింది. కుమారుడి మృతిట్క సయ్యద్ హైదర్ షా మాట్లాడుతూ.. తన కుమారుడు పని మీద మంగళవారం పహల్గామ్ వెళ్లాడు. మధ్యాహ్నం 3.00 గంటల ప్రాంతంలో దాడి గురించి తమకు తెలిసిందని చెప్పారు. అతడికి ఫోన్ చేస్తే.. స్విచ్‌డ్ ఆఫ్ వచ్చింది. సాయంత్రం 4.40 గంటలకు మరోసారి ఫోన్ చేస్తే.. రింగ్ అయింది కానీ ఎవరు లిఫ్ట్ చేయలేదు. ఈ నేపథ్యంలో తామంతా పోలీస్ స్టేషన్‌కు వెళ్లామని.. అక్కడ తన కుమారుడు మరణించినట్లు పోలీసులు చెప్పారన్నారు.

## హైదరాబాద్ కు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24

ఏడు రోజుల జపాన్ పర్యటన ముగించుకొని సీఎం రేవంత్ రెడ్డి, బుధ వారం రాత్రి హైదరాబాద్ కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. దాదాపు 7 రోజుల పాటు జపాన్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ పలు పారిశ్రామిక సంస్థలతో రూ.12,062 కోట్ల పెట్టుబడుల ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇక ఈనెల 25, 26న హైదరాబాద్ వేదికగా జరగనున్న 'భారత్ సమ్మిట్ ఏర్పాట్లపై ఈరోజు మంత్రులు, ఉన్నతాధి కారులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు.

## మరోసారి తెరపైకి తెలంగాణ కొత్త సీఎస్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24

తెలంగాణ ప్రభుత్వ కొత్త చీఫ్? సెక్రటరీ ఎవరనేదానిపై ఐఏఎస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. పలువురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా ఉన్న శాంతి కుమారి, ఏప్రిల్ 30 న పదవీ విరమణ చేయనున్నారు. ఆమె స్థానంలో ఎవరు వస్తారన్నది ఆసక్తి రేపుతోంది. స్పెషల్? సీఎస్?లుగా ఉన్న కొందరు ఐఏఎస్?లు ఇప్పటి నుంచే ప్రయత్నాలు సాగిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. సీని యర్? ఐఏఎస్?లతోపాటు ప్రభుత్వ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించిన ఉన్నతాధికారులు ఈ పదవి కోసం పోటీ పడుతున్నారు. రేసులో జయేశ్ రంజన్, వికాస్ రాజ్, రామకృష్ణా రావు, శశాంక్? గోయల్? ముందు వరుసలో ఉన్నారు. వాస్తవానికి శాంతికుమారి, బీఆర్?ఎస్? ప్రభుత్వ హయాంలోనే సీఎస్?గా నియమితుల య్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్?ఎస్? ఓడిపోయి.. కాంగ్రెస్? అధికారంలోకి రావడంతో ఆమెను మారుస్తారనే ప్రచారం జరిగింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి మార్పు లేకుండా.. శాంతి కుమారినే చీఫ్? సెక్రటరీగా కంటిన్యూ చేస్తూ వస్తోంది. 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన రామ కృష్ణారావు,ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్? స్పెషల్? సీఎస్?గా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండగా, ప్రభుత్వానికి అవసరమైన నిధులను సమకూర్చడంలో ఆయన కీలకంగా వ్యవహ రించినట్లు పేరుంది. ఈయన వైపే కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపు తున్నట్లు తెలుస్తోంది. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ ప్రస్తుతం ఐటీ, ఇండస్ట్రీస్? స్పెషల్? సీఎస్?గా కొనసాగు తున్నారు. ఈయనపేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

## జూన్ 1న కానిస్టేబుల్ ఫైనల్ పరీక్ష

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించిన తుది పరీక్ష జూన్ 1వ తేదిన జరుగనుంది. ఆ రోజు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష జరుగుతుం దని పోలీస్ నియామక బోర్డు చైర్మన్ రాజీవ్ కుమార్ మీనా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతి కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం బోర్డు వెబ్‌సైట్ sÁçoprb.ap.çdŸïo.in వెబ్‌సైట్‌ను రెగ్యులర్‌గా సందర్శించాలని పేర్కొన్నారు. డిసెంబర్ 30 నుంచి ఫిబ్రవరి 1వ తేది వరకు నిర్వహించిన ఫిజికల్ టెస్ట్‌లో 95,208 మంది అర్హత సాధించగా, ఈవెంట్స్‌లో 38,910 మంది అర్హత సాధించారని తెలిపారు.

## త్వరలో గట్టిగా జవాబిస్తాం రాజ్‌నాథ్.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24

దిల్లీ:కశ్మీర్‌లోని పహల్గాంలో తీవ్రవాద దాడికి పాల్పడిన వారికి, వారి వెనక సూత్రధారులకు అతి త్వరలో గట్టి సమాధానం చెబుతామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం హెచ్చరించారు. ఇలాంటి ఉగ్రవాద చర్యలతో భారత్‌ను ఎవరూ బెదిరించలేరని ఆయన అన్నారు. "ఒక మతాన్ని లక్ష్యంగా చేసుకుంటూ ఉగ్రవాదులు పాల్పడిన దాడిలో నిన్న మనదేశ అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ అమానుష చర్య మనందరినీ శోకంలో ముంచేసింది. తీరని వేదన మిగిల్చింది" అని రక్షణ మంత్రి అన్నారు. "ఇందుకు సమాధానంగా భారత ప్రభుత్వం తీసుకోదగిన చర్యలన్నీ తీసుకుంటుందని ఈ వేదికపై నుంచి దేశ ప్రజలకు హామీ ఇస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తలెత్తిన పరిస్థితుల్ని సమీక్షించేందుకు తన లద్దాఖ్ పర్యటనను రాజ్‌నాథ్ రద్దు చేసుకున్నారు. బుధవారం ఆయన దాదాపు రెండున్నర గంటలపాటు జమ్మూకశ్మీర్ పరిస్థితిని సమీక్షించారు.

## ఇది పర్యాటకులపై దాడి కాదు భారత్ పై దాడి ప్రధాని నరేంద్ర మోడీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24

ఉగ్రవాది ఎక్కడ తల దాచుకున్న సరే వెతికి మరి శిక్షిస్తామని, ప్రధానమంత్రి అన్నారు. ఉగ్రవాదులకు మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠినంగా శిక్షిస్తామని అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బీహార్ లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో ప్రధాని పాల్గొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిపై నేరుగా స్పందించారు. అమాయకులైన ప్రజలను పొట్టనబెట్టుకున్న వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఈ ఉగ్రదాడి వెనుక ఉన్న వారు.. ఇందులో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది భారతీయులు విరిచేస్తారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు యావత్ భారత్ దృఢ సంకల్పంతో ఉంది అమాయకులైన ప్రజలను ఉగ్రవాదులు అతికిరాత కంగా చంపేశారు. ఈ దుర్మార్గమైన దాడులకు తెగబడ్డవారు ఎక్కడున్నా తీసుకొచ్చి మట్టిలో కలిపేసే సమయం వచ్చింది. ముష్కరులు కలలో కూడా ఊహించని విధంగా వారిని శిక్షిస్తాం. ఇది పర్యటకులపై జరిగిన దాడి కాదు... భారత్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. దాడులకు పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించు కుంటారు.అని ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన విదేశాల కు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలియ జేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ తమకు అండగా నిలిచారని ప్రధాని పేర్కొన్నారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## భారతదేశ 64 ఏళ్ల ఒప్పందానికి స్వస్తిఎడారిగా మారనున్న పాకిస్తాన్?



హైదరాబాద్ నివాస్ న్యూస్

ఏప్రిల్ 24 కాశ్మీర్ లోని పహల్గామ్ లోని బైసరన్ వ్యాలీ ఉగ్రవాదుల సృష్టించిన మారణకాండ భారతదేశం మొత్తాన్ని కన్నీటి సంద్రంలో ముంచివేసింది. ఈ దాడిలో 28 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు. దీనికి తామే కారణం అని పాక్ ప్రేరేపిత లష్కరే తోయిబా ప్రాక్సీ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ టీఆర్‌ఎఫ్ ఉగ్రసంస్థ ప్రకటించింది. ఈ దాడిలో పాకిస్తాన్ ప్రమేయం కూడా ఉన్నట్టు భారత ఇంటెలిజెన్స్ సంస్థలు కనుగొన్నాయి. పాకిస్తాన్ ప్రభుత్వం తమకేమీ సంబంధం లేదని బుకాయిస్తున్నప్పటికీ...ఉగ్రవాదులకు ఊతమిచ్చింది ఆ దేశమేనని స్పష్టంగా తెలుస్తోంది. పహల్గామ్ దాడులపై కేంద్ర ప్రభుత్వం వెంటనే అలెర్ట్ అయింది. ప్రధాని మోదీ తన సౌదీ పర్యటనను మధ్యలోనే ముగించుకుని వచ్చేశారు. ఈరోజు ఉదయం నుంచీ రక్షణశాఖ, క్యాబినెట్ తో చర్చలు జరుపుతూనే ఉన్నారు. వీటి తర్వాత పాకిస్తాన్ విషయంలో భారత ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. పాక్ పౌరులు, పర్యటకులు ఎవరైనా ఇండియాలో ఉంటే వారం రోజుల్లో వారి దేశానికి వెళ్లాలని అట్టారి ఇంటిగ్రేటెడ్ చెక్పోస్ట్ ను వెంటనే నిలిపివేస్తున్నట్లుగా కేంద్రం తెలిపింది. పాక్ పౌరులును ఇండియాలోకి అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అంతేకాకుండా ఇండస్ వాటర్ ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఎస్ ఏ ఏ ఆర్ సి.వీసా మినహాయింపు పథకం వీసాల కింద పాకిస్తానీ పౌరులు భారత్ లో ప్రయాణించడానికి అనుమతించబడరు. ప్రస్తుతం భారత్ లో ఉ వారు కూడా 48 గంటల్లో తమ దేశానికి వెళ్ళిపోవాలి

.సింధూ జలాల ఒప్పందం

సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత్ చాలా సార్లే అవకాశం ఇచ్చింది. అయినప్పటికీ ఆ దేశం మారలేదు. ఇప్పుడు తాజాగా జరిగిన ఉగ్రదాడితో కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఇంక ఉపేక్షించేదే లేదంటూ సింధు జాలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. గతంలోనే ప్రధాని మోదీ రక్తం, నీరు కలిపి ఒకచోట ప్రవహించలేదు అని అన్నారు. కానీ ఇప్పటి వరకు పాక్ ను ఇబ్బంది పెట్టకూడదనే ఆలోచనతో సిధుజలాల జోలికి వెళ్ళలేదు. తాజాగా పాక్ తో దౌత్య సంబంధాలతో పాటూ 64 ఏళ్ళ సింధు జలాల ఒప్పందాన్ని కూడా రద్దు చేసుకుంది భారత్.

ఎడారిగా మారనున్న పాక్.

ఇది పాక్ చాలా పెద్ద షాక్. ఇండస్ రివర్ వాటర్ ఆగిపోతే పాకిస్తాన్ ఎడారిగా మారుతుంది అనడంతో ఎటువంటి సందేహం లేదు. ప్రపంచంలో అతి తక్కువ నీటి వనరులు ఉన్న దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. దీనికి ప్రధాన ఆయువు ఇండస్ రివర్ వాటర్ ఒక్కటే. మొత్తం దేశ వ్యవసాయం సింధూ జలాలపైనే ఆధారపడి ఉంటుంది. అక్కడి పంజాబ్, సింధ్ వంటి రాష్ట్రాలకు ఇదే ప్రధాన వనరు. బలూచిస్తాన్, ఖైబర్ ఫఖ్తుంఖ్వా, సింధ్ ప్రాంతాలు అతి తక్కువ నీటి వనరులు కలిగిన ప్రాంతాలుగా ఉన్నాయి. ఇప్పుడు భారత్ ఈ నీటిని ఆపేస్తే ఈ ప్రాంతాలన్నీ ఎడారిగా మారతాయి. ఇప్పటికే విపరీతమైన ద్రవ్యోల్బణం, పేదరికాన్ని ఎదుర్కొంటున్న పాకిస్తాన్ ఈ దెబ్బకు మలమల మాడిపోవడం ఖాయం. దీంతో అక్కడ తాగు నీటికి కూడా కొరత ఏర్పడుతుంది.

ఏమిటీ ఒప్పందం..?

లసింధూ నదీ జలాలపై 1960లో అప్పటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్లు వరల్డ్ బ్యాంక్ మధ్యవర్తిత్వంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీని ప్రకారం భారత్కి తూర్పు నదులు బియాస్, రావి, సట్లేజ్లపై, పాకిస్తాన్కి పడమర నదులైన సింధు, చీనాబ్, జీలం నదులపై నియంత్రణ ఉంటుంది. సింధూ నది చైనాలో పుట్టి భారత్ మీదుగా పాకిస్తాన్ లోకి ప్రవహిస్తుంది. అందువల్లనే ఈ నదిపై రెండు దేశాల ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం వల్ల సింధూ జలాల్లో 80 శాతం నీటిని పాక్ వినియోగించుకుంటోంది. ఇంతకు ముదుకడా చాలా సార్లు ఈ షింధూ జలాల ఒప్పందం వివాదాస్పదం అయింది. దీని వల్ల భారత్ కన్నా పాకిస్తాన్ ఎక్కువ లబ్ధి పొందిందనే వాదన కూడా ఉంది. 2016 ఉరీ ఉగ్రదాడి తర్వాత భారత ప్రధాని నరేంద్రమోడీ.. "రక్తం, నీరు కలిసి ప్రవహించలేవు" అని వ్యాఖ్యానించారు. 2023లో ఈ ఒడంబడికపై మళ్లీ చర్చించాల్సిందిగా భారత్ అధికారికంగా పాకిస్తాన్కి తెలియజేసింది. అయితే, పాక్ మాత్రం పాత ఇండస్ వాటర్ ట్రిటీ నిర్దేశించిన విధానాలకు కట్టుబడి ఉండాలనే కోరికను వ్యక్తం చేసింది. అయితే ఇప్పుడు మాత్రం పాక్ కు గట్టిగానే బుద్ధి చెప్పాలని భారత్ నిర్ణయించుకుంది. అందుకే ఆ దేశానికి జీవనాడి అయిన సింధూ జలాలను కట్ చేసి పారేసింది.

## వరంగల్ జిల్లాలో 14 మంది మావోయిస్టులు లొంగుబాటు




**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

వరంగల్ జిల్లా కేంద్రంలో 14 మంది మావోయిస్టులు ఈరోజు ఉదయం లొంగిపో యారు. పోలీసులు ఎదుట లొంగిపోయిన వారిని ఐజి చంద్రశేఖర్ రెడ్డి, మీడియా ముందుకు తీసుకువచ్చా రు. ఒక్కొక్క మావోయిస్టు కు రూపాయలు 25 వేల ఆర్థిక సహాయం అందించా రు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ. నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఆయన సూచిం చారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయిన సహకారం అందిస్తాం జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఐజి చంద్రశేఖర్ రెడ్డి, తెలిపారు.

లొంగిపోయిన వారి పేర్లు

AOBSZC డివిజన్ గాలికొండ ఏరియా కమిటీ సభ్యుడు మడవి అంద ఏ రాజేష్, మరియు కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి ఏ ఉదయ్ కి చెందిన ప్రొటెక్షన్ టీం ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి, డివిజన్ కమిటీ సభ్యులు మరకం హిడుమే, మడకం జోగి ఏ కోవాసి జోగి, పోడియం భూమిక ఏ సోడి కోసి ఏ వెన్నెల, సోడి బుద్రి ఏ బద్రి, మడవి పూజే, హేమ్లా సోను, సోడి రమేష్ ఏ భీమా మిలిషియా సభ్యులు అట్టం బుద్ర, కోవాసి ఇడుమ, కోర్సా లాలు, హేమ్లా సుక్కు ఏ అర్జున్, కోర్సా సుక్కు లొంగిపోయినవారు ఛత్తీసగఢ్, ఒరిస్సా రాష్ట్రల లో పలు విధ్వంసకర సంఘటనలలో, పోలీసు లపై దాడి చేసిన ఘటనల లో, ఇన్ఫార్మర్ల నెపంతో హత్య చేసిన సంఘట నలలో పాల్గొన్నారు.

## నేటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారం చేస్తున్న కమిషన్ ఈరోజు నుంచి రెండో దశ దర్యా ప్తును ప్రారంభించనుంది, జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే మొదటి దశలో ప్రాథమికంగా విచారణ నిర్వహించింది ఇప్పుడు రెండో దశలో మరింత లోతుగా దర్యాప్తు జరుపునుంది, గత ప్రభుత్వంలో సదరు ప్రాజెక్టుల నిర్మాణాలకు బాధ్యులుగా వ్యహరించిన వారికి నోటీసులు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా ఆ సమయం లో కీలక పదవుల్లో ఉన్న అధికారులకు నోటీసులు జారీ చేసి వారి స్టేట్‌మెంట్ ను రికార్డ్ చేయనున్నారు. ముఖ్యంగా ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తీసుకున్న నిర్ణయాలు, ఖర్చు చేసిన నిధులపై మలిదశ విచారణలో ప్రధానంగా ఆరా తీయనున్నట్లుగా సమాచారం. అయితే, ఈ నెలాఖరుతో కాళేశ్వరం కమిషన్ గడువు ముగియనుండటంతో మరో రెండు నెలల వ్యవధితో గడువును పొడిగిస్తూ సీఎస్ శాంతి కుమారి,అధికారిక ఉత్తర్వులు జారీ చేయను న్నట్లుగా విశ్వసనీయంగా తెలుస్తోంది.

## ఉగ్రవాది సానుభూతిపరుడిపై కేసు నమోదు. అరెస్ట్ చేసిన పోలీసుల



**ఝూర?ండ్/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

ఝూర?ండ్‌లోని బొకారోలో మహ్మద్ నౌషాద్ (31) అనే వ్యక్తి ఉగ్రవాదులకు సానుభూతి తెలిపినందుకు అరెస్టయ్యాడు. పాకిస్తాన్, లష్కరే తోయిబాకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. "ధన్యవాదాలు పాకిస్తాన్, లష్కరే తోయిబా, దేవుడు మిమ్మల్ని ఆశీర్వదిస్తాడు." బలిదిహ్ పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో పోలీసులు వేగంగా చర్యలు తీసుకున్నారు.

## భారత్ దెబ్బకు మొదలైన పాకిస్తాన్ పతనం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావంతో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ ఒక్కసారిగా పతనమైంది. పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. పాకిస్తాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ భారీగా పతనమైంది. మార్కెట్ ప్రారంభమైన వెంటనే స్టాక్ సూచీలు క్షీణించాయి. కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌పై కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ కుదేలు అయింది. పహల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులపై అత్యంత దారుణంగా కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడిలో 28 మంది మరణించారు. పాక్ ఉగ్రవాదుల దాడి తర్వాత భారత ప్రభుత్వం దయాది దేశం విషయంలో కఠినమైన చర్యలు చేపట్టింది. దాంతో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ ప్రారంభమైన వెంటనే కుప్పకూలింది. పాకిస్తాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ గురువారం ప్రారంభ వాణిజ్యంలో భారీ పత నాన్ని నమోదు చేసింది. ఈరోజు ప్రారంభ ట్రేడింగ్‌లో పాకిస్తాన్ 100 ఇండెక్స్ 2.12 శాతం (2485.85 పాయింట్లు) క్షీణించి 1,14,740.29 పాయింట్లకు చేరుకుంది. మార్కెట్ ప్రారంభమైన వెంటనే పెట్టుబడిదారులు అమ్మకాలు ప్రారంభించారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు భయాం దోళనకు గురయ్యారు. ఏప్రిల్ 24న మార్కెట్ ప్రారంభమైన వెంటనే పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు చేపట్టారు. ఫలితంగా స్టాక్ మార్కెట్లో భయాందోళనలు నెలకొన్నాయి. కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడి అనంతరం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్‌కు వ్యతి రేకంగా అనేక కఠినమైన నిర్ణయాలను ప్రకటించింది. అందులో ప్రధానంగా సింధు జల ఒప్పందాన్ని నిలిపి వేయడం, వాఘా–అట్టారి సరిహద్దును మూసివేయ డం, పాకిస్తాన్ పౌరులకు సార్క్ కింద వీసా మినహా యింపును రద్దు చేయడం వంటివి ఉన్నాయి. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు సింధు నది నీరు చాలా ముఖ్యమైనది.ల దయాది దేశం ఎక్కువగా ఆ నీటిపై ఆధారపడుతోంది. అంతేకాదు.. పాకిస్థాన్ వృద్ధి అంచనాలను 2.6 శాతానికి తగ్గించింది. దీని ప్రభావంతో పాక్ స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. ఈరోజు పాక్ స్టాక్ మార్కెట్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొటోంది. కానీ, భారతీయ స్టాక్ మార్కెట్లపై మాత్రం ప్రభావం పెద్దగా పడలేదు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి లో భాగంగా ముంబై తిరుపతి లో హై అలర్ట్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

జమ్మూకశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో ముంబైలో హైఅలర్ట్ ప్రకటించారు. సముద్ర తీర ప్రాంతంలో అదనపు బలగాలను మోహరించారు. ప్రార్థనా మందిరాలు, రైల్వే స్టేషన్లు ఇతర రద్దీ ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబ్ స్క్వాడ్స్, ఏ టి ఎస్ బృందాలు, డ్రోన్లు, నైట్ విజన్ కెమెరాలతో తనిఖీలు చేస్తున్నారు. ఇటు తిరుమల తిరుపతిలోనూ భద్రతను టిటిడి కట్టుదిట్టం చేసింది. ఘాట్ రోడ్డులో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు.

## మారిని మట్టిలో కలిపేస్తాం ఇక యుద్ధమే మోదీ సంచలన ప్రకటన



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. ఉగ్రదాడిలో అమాయకులు చనిపోయారని అన్నారు. గురువారం ఆయన బీహార్ పర్యటనకు వెళ్లారు. అక్కడ నిర్వహిస్తున్న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ కార్యక్రమంలో.. రూ. 13,480 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని.. ఉగ్రదాడిలో మరణించిన బాధితులకు నివాళులర్పించారు. అలాగే తన ప్రసంగానికి ముందు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం మాట్లాడుతూ.. " పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదులను భూమిలోకి తొక్కేస్తాం. కలలో కూడా ఊహించని శిక్షలు విధిస్తాం. పహల్గాం ఘటనతో దేశమంతా దుఃఖంలో మునిగిపోయింది. మృతుల కుటుంబాలకు దేశమంతా అండగా ఉంటుంది. ఇది కేవలం పర్యాటకులపై జరిగిన దాడి కాదు. భారత ఆత్మపై జరిగింది. ఉగ్రవాదుల వేట కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. చనిపోయిన వాళ్లలో అన్న రాష్ట్రాలకు చెందిన వాళ్లు ఉన్నారు. ఉగ్రవాదులకు సహకరించిన సూత్రధారులను కూడా వదలిపెట్టమని" ప్రధాని మోదీ అన్నారు.

## తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాలు 2025ఒక్క మార్కు.. ఒకే ఒక్కమార్కు 1.85 లక్షల మందిని ఫెయిల్ చేసింది

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

2025తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఒక్క మార్కు తేడా అనేకమంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపింది. బోర్డు వర్గాల ప్రకారం, దాదాపు 1.85 లక్షల మంది విద్యార్థులు ఒక్క మార్కు తేడాతో ఉత్తీర్ణత సాధించలేకపోయారు. ఇది విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆవేదనను కలిగించింది. ఈ ఏడాది మొత్తం ఉత్తీర్ణత శాతం 71.37గా నమోదైంది. ఇందులో బలమైన ప్రదర్శన కనబర్చిన గురుకుల విద్యా సంస్థలు 83.17 శాతం ఉత్తీర్ణతతో ముందున్నాయి. అంతేకాకుండా, కొన్ని కళాశాలల్లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థులు మెరిశారు. బైపీసీ స్ట్రీమ్‌లో ఓ విద్యార్థిని 997 మార్కులతో టాప్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. అలాగే ఎంపీసీలో నలుగురు విద్యార్థులు 996 మార్కులు సాధించారు. దేవరకొండ గిరిజన సంక్షేమ పాఠశాలలో చదివిన విద్యార్థిని కూడా బైపీసీలో 996 మార్కులు సాధించడం విశేషం.



ఒక్క మార్కుతో ఇదిలా ఉంటే.. 1.85 లక్షల మంది ఫెయిల్ కావడంపై విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు చెప్పినట్లు, గ్రేస్ మార్కులు, రీ–వెల్యూయేషన్ విధానాలపై స్పష్టత అవసరం. అలాగే, విద్యార్థుల మెరుగైన మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని, మరింత హృదయపూర్వక పరీక్షా విధానం అవసరమని సూచిస్తున్నారు. రీవాల్యువేషన్, రీకౌంటింగ్‌లో ఇందులో చాలా మంది పాస్ అయ్యే అవకాశం ఉంది.

మే 22 నుంచి సప్లిమెంటరీ

ఇక మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని అధికారులు ప్రకటించారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ మే మొదటి వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇందులో ఫెయిల్ అయిన విద్యార్థులు ఫాస్ అయ్యే అవకాశం ఉంది.

## ముగిసిన హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని రెండు పోలింగ్ కేంద్రాల్లో ఎక్స్అఫీషియో సభ్యులు, కార్పొరే టర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 112 మంది ఓటర్లకుగాను 88 మంది ఓటు వేశారు. 78.57 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారి (ఆర్వో) అనురాగ్ జయంతి తెలిపారు. మజ్లిస్ అభ్యర్థిగా మిర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి, బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు బరిలో నిలిచారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఓటు హక్కు వినియోగించు కోగా.. పార్టీ నిర్ణయం మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు 24 మంది పోలింగ్‌లో పాల్గొనలేదు. మజ్లిస్ ప్రజాప్రతినిధులు 50 మందిబీ బీజేపీ నుంచి 24 మందిబీ కాంగ్రెస్ నుంచి 14 మంది ఓటు వేశారు. 31 మంది ఎక్స్అఫీషియో సభ్యులకు గాను 22 మంది, 81 మంది కార్పొరేటర్లకుగాను 66 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. మధ్యాహ్నం 2 గంటలకల్లా 88 మందీ ఓటేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మజ్లిస్ ఎంపీ అసదు ద్దీన్ ఒవైసీ జీహెచ్ఎంసీ ఆఫీసులోని భవన నిర్వ హణ విభాగం గదిలో ఉన్న పోలింగ్ కేంద్రంలో, కార్పొ రేటర్లు



లైబ్రరీ హాల్‌లోని కేంద్రంలో ఓటేశారు. పోలింగ్ ముగిశాక బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూంలో భద్రపర్చారు. 25న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు జరగనుంది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు కొందరు ఓటింగ్‌కు వస్తు న్నారని ప్రచారం జరిగినప్పటికీ.. ఎవరూ పోలింగ్‌లో పాల్గొనలేదు. ఎన్నికల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ ఒక్కటేనని, మజ్లీస్ ను నిలువరించేది బీజేపీ మాత్రమేనని ఆ పార్టీ అభ్యర్థి గౌతమ్‌రావు చెప్పారు.

## బీజాపూర్ అడవుల్లో మరోసారి ఎదురు కాల్పులు : ముగ్గురు మావోయిస్టులు హతం

**చత్తీస్ ఘడ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

ఛత్తీస్‌గఢ్‌లో మావోయి స్టుల ఏరివేత కొనసాగు తున్నది. బీజాపూర్ జిల్లా ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఉదయం నుండి ఈరోజు ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మరణించా రు. మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో భద్రతా బల గాలు, స్థానిక పోలీసులు సంయుక్తంగా గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు తారసపడిన మావోయి స్టులు.. కాల్పులు జరిపారు. ప్రతిగా భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు అక్కడి కక్కడే మృతిచెందారు. ఈ ప్రాంతంలో ఇంకా గాలింపు కొనసాగుతున్న దని అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్యమ మరింత పెరిగే అవకాశం ఉన్నది.మరోవైపు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ములుగు జిల్లా వాజేడు, వెంకటాపు రం నూగూరు మండలాల తోపాటు.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పరిధిలోని కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నది. సుమా రు 3 వేల మందికిపైగా పోలీస్ బలగాలు, సీఆర్పీఎఫ్, కోబ్రా దళాలు అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. మావోయిస్టు కీలక నాయకుడు హిడ్మా దళం కోసం గాలింపు చేస్తున్నట్టు తెలుస్తున్నది. పోలీసులు 'బచావో కర్రెగుట్టలు' పేరుతో స్పెషల్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. 250 కిలోమీటర్ల మేర విస్తరించిన కర్రెగుట్టలను వేలాదిమంది బలగాలు పూర్తిగా ఆధీనంలోకి తీసుకున్నట్టు తెలుస్తున్నది. మావోయిస్టుల కదలికల ప్రచారం,



పోలీసుల కూంబింగ్‌తో ఏజెన్సీలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. వెంకటాపురం,నూగూరు, కస్తూర్బా పాఠశాల ఆవరణ లో భద్రతా బలగాల అధికారులు బుధవారం రెండు హెలికాప్టర్లను మోహరించారు. హెలిప్యాడ్ వైపు వెళ్లేందుకు ఎవరినీ అనుమతించకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అటవీ ప్రాంతంలో హెలికాప్టర్లు తిరుగుతు న్నాయని, కాల్పుల శబ్దాలు కూడా వినిపిస్తున్నాయని, ములుగు ప్రాంతంలో ఇంత పెద్ద స్థాయిలో కూంబింగ్ నిర్వహించడం ఇదే తొలి సారి అని సమీప గామాల ప్రజలు చెప్తున్నారు.

## తెలంగాణలో హై అలెర్ట్ కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

హెచ్ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం ఏప్రిల్ 25,26 తేదీల్లో భారత్ సమిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్–2025 హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నెల 25, 26 వ తేదీల్లో హెచ్ఐసీసీ కేంద్రంగా జరగనున్న భారత్ సమిట్–2025, మే 7 నుంచి 31 వరకు జరగనున్న మిస్ వరల్డ్–2025 సహా పలు జాతీయ స్థాయి కార్యక్రమాల నేపథ్యంలో భద్రతను మరింత పటిష్టం చేయనున్నారు. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికల నేపథ్యంలో సీఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. ఈ మేరకు డీజీపీ జితేందర్ బుధవారం రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు పలు అంశాలపై సూచనలు చేసినట్లు తెలిసింది. జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై భారత్ సమిట్‌లో చర్చ జరగనుంది. ఈ సమిట్‌లో రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో పాటు మిస్ వలర్డ్ పోటీలకు 140 దేశాల నుంచి కంటెస్టెంట్స్




హాజరవుతున్నారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగం సవాల్‌గా తీసుకుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే టెర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టినట్టు సమాచారం. భారత్ సమిట్ జరిగే సైబరాబాద్ కమిషనరేట్ పరిసర ప్రాంతాలను గురువారం రాత్రి నుంచే తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. హైటెక్ సిటీ సహా విదేశీయులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు.

# రక్తం చుక్క చిందించకుండా రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్: ఎమ్మెల్సీ కవిత



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్షగా నిలబడేది గులాబీ జెండా మాత్రమేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ బాగుండాలని బీఆర్ఎస్ నాయకులు కోరుకుంటా రని.. కానీ కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాత్రం తమ కు ఓట్లు బాగా రావాలని అనుకుంటున్నారని విమర్శించారు. ఆ రెండు పార్టీలు ప్రజల మధ్య చీలక తీసుకొచ్చి ఓట్లు పొందేందుకు ప్రయ త్నాలు చేస్తుంటాయని మండిపడ్డారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగణాన్ని పార్టీ శ్రేణులతో కలిసి గురువారం నాడు ఎమ్మెల్సీ కవిత పరిశీలించారు. కాంగ్రెస్‌ది చేతగాని ప్రభుత్వమని ప్రజలకు తెలిసిపోయిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో 16 పనులు కూడా కాలేదని విమర్శించారు. దేశానికే సేవలు అందించడానికి టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందామని వివరించారు. పరిణితి చెందడం ప్రకృతి ధర్మమని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిందంటే అది ప్రజల కోరుకున్న రెవల్యూ షన్ అని చెప్పారు. రజతోత్సవం ఎందుకు చేసుకుంటున్నారని కొంతమంది వెకిలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు అవాకులు, చెవాకులు, పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడే మాటలను ప్రజలు క్షమించరని చెప్పా రు.బీఆర్ఎస్ పార్టీలోని మహిళా నాయకత్వాన్ని పటిష్టం చేయడానికి కేసీఆర్ రోడ్ మ్యాప్ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ ప్రజల విజయా న్ని ప్రపంచానికి చాటడానికే బీఆర్ఎస్ రజతోత్సవ సభ అని చెప్పారు. తెలంగాణ అస్తిత్వం కోసం 2001లో కేసీఆర్ పడికిలి బిగించి ఉద్యమాన్ని మొదలు పెట్టారని గుర్తుచేశారు. ఉద్యమం మొదలుపెట్టి నప్పుడు ఉత్పన్నమైన అన్ని అనుమానాలను కేసీఆర్ పటాపంచలు చేశారన్నారు. ఒక రక్తం చుక్క కూడా చిందించ కుండా రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని కొనియాడారు.

# ఉగ్ర 'వేట' మొదలైంది. జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

శ్రీనగర్ ముంబైలో 2008లో జరిగిన మారణహోమం తరువాత పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రవాద ఘటన భారత్‌ను ఉలిక్కిపడేలా చేసింది. అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కావడానికి కాస్త ముందుగా నలుగురు సాయుధ ముష్కరులు 26 మంది టూరిస్టులను పహల్గాంలో పొట్టనపెట్టుకోవడంతో సాయుధ బలగాలు అప్రమత్తమయ్యాయి. ఈ మారణహోమానికి కారకులైన ముష్కరులను మట్టుపెట్టేందుకు పెద్దఎత్తున గాలింపు చర్యలు చేపట్టాయి. వేలాది మంది సాయుధ పోలీసులు, భద్రతా సిబ్బంది జమ్మూకశ్మీర్‌ను జల్లెడ పడుతున్నారు. పలు చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, అమానుష దాడికి పాల్పడిన ముష్కరులను మట్టుబెట్టి, బాధితులకు న్యాయం చేసేందుకు బలగాలు పూర్తి స్థాయిలో దృష్టిసారించాయని ఇండియన్ ఆర్మీ ఒక ప్రకటనలో తెలిపింది.

సిగ్గుతో తలవంచుకోవాలి.. పహల్గాం దాడిపై జమ్మూకశ్మీర్‌లో వెల్లువెత్తిన నిరసనలు

పహల్గాం దాడులు తప పనేనంటూ అంతగా ప్రాచుర్యంలో లేని కశ్మీర్ రిసెస్టెన్స్ మిలిటెంట్ గ్రూప్ ప్రకటించుకుంది. 85,000 మందికి పైగా బయటవ్యక్తులు (ఔట్ సైడర్స్) కశ్మీర్ ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరచుకోవడం ద్వారా డెమోగ్రాఫిక్ మార్పులు చోటుచేసుకుంటున్నాయని మిలిటెండ్ గ్రూప్ సామాజిక మాధ్యమాల్లో అసంతృప్తి వ్యక్తం చేసింది. మంగళవారంనాడు తాము ఎవరిపై దాడి చేశామో ఆ టూరిస్టులు సాధారణ టూరిస్టులు కాదని, భారత భద్రతా ఏజెన్సీలతో ముడిపడిన వ్యక్తులని పేర్కొంది.

పర్యటన అర్ధాంతరంగా ముగించుకుని

కాగా, పహల్గాం మారణహోమానికి బాధ్యులైన వారిని ఎట్టి పరిస్థితిల్లోనూ వదలిపెట్టే ప్రసక్తి లేదని ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సౌదీ అరేబియా పర్యటనను అర్ధాంతరకంగా ముగించుకుని బుధవారం ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు. విమానాశ్రయం వద్దే జాతీయ భద్రతా సలహాదారు, విదేశాంగ మంత్రి, ఇతర సీనియర్ అధికారులతో సమావేశమయ్యాయి. బుధవారం సాయంత్రం భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీతో కూడా మోదీ సమావేశం కానున్నారు.

వెనక్కి మళ్లుతున్న టూరిస్టులు

పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పలువురు పర్యాటకులు తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు. ఇందుకోసం శ్రీనగర్ నుంచి అదనపు విమానాలను నడుపుతున్నారు. పలువురు పర్యాటకులు శ్రీనగర్‌లో హెూటళ్లను ఖాళీ చేసి టాక్సీల్లో వెళ్లిపోతున్న దృశ్యాలు స్థానిక టీవీల్లో ప్రసారమవుతున్నాయి. "ఇలాంటి పరిస్థితుల్లో మా పర్యటనను ఎలా కొనసాగించగలం?" అని ఢిల్లీ నుంచి వచ్చిన పర్యాటకుడు సమీర్ భరద్వాజ్ ప్రశ్నించారు. ఉద్రిక్తతల మధ్య ప్రయాణం కొనసాగించలేమని, వ్యక్తిగత భద్రతకు తాము ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు.

జీవనోపాధిపై ప్రభావం..ఆటోడ్రైవర్లు ఆవేదన

ఉగ్రవాదుల దాడి తమ జీవనోపాధిపై ప్రభావం చూపుతుందని, అయితే దానికంటే కూడా ప్రజల విలువైన ప్రాణాల గురించే తాము ఎక్కువగా ఆలోచిస్తున్నామని హహల్గాం ఆటో డ్రైవర్ గుల్జార్ అహ్మద్ తెలిపారు. ఈ దాడి వల్ల టూరిజం పరిశ్రమపై మచ్చ పడిందని ఆయన వాపోయారు. ప్రజల ప్రాణాలను బలితీసుకున్న ముష్కరులను తీవ్రంగా శిక్షంగా చేయాలని, అప్పుడే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడేందుకు ఎవరూ సాహసం చేయరని అన్నారు.

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అండ

కాగా, పహల్గాం ఉగ్రదాడిని అత్యంత పాశవిక దాడిగా నాలుగు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చిన ఆమెరికా ఉ పాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ దాడిని సామాజిక మాధ్యమవంలో తీవ్రంగా ఖండిస్తూ భారత్‌కు సంఘీభావం తెలిపారు. ఉగ్రవాదంపై పోరుతో భారత్‌కు అమెరికా అండగా ఉంటుందన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇటలీ ప్రధాని మెలోని సైతం పహల్గాం ఉగ్రదాడిని ఖండించారు. అమాయక ప్రజానీకంపై ఉగ్రదాడులు ఆమోదయోగ్యం కాదని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ అన్నారు. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పహల్గాం ఘటనపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. మా అతిథులు లోయను (కశ్మీర్) విడిచిపెట్టి వెళ్తుండటంతో హృదయం బరువెక్కిపోయిందని, అయితే ఇదే సమయంలో వాళ్లు ఎందుకు వెళ్లిపోతున్నారో అర్థం చేసుకోగలమని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటకులు సురక్షితంగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్రభుత్వ యంత్రాగానికి ఆదేశాలిచ్చామని చెప్పారు.మరోవైపు, ఉగ్రదాడులకు పాల్పడిన వారి వెనుక ఎవరున్నారనేది అధికారికంగా ఇంకా ధ్రువీకరణ కానప్పటికీ పాక్ తీవ్రవాద గ్రూపులేఈ అమానుషానికి పాల్పడినట్టు అనుమానిస్తున్నామని అధికారులు తెలిపారు. కాగా, పహల్గాం దాడిలో పలువురు టూరిస్టులు ప్రాణాలు కోల్పోవడంపై పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ ఖాన్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# ఉధంపూర్ సరిహద్దు ప్రాంతంలో ఎదురు కాల్పులు - జవాన్ వీర మరణం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

జమ్మూకశ్మీర్‌లోని ఉధంపూర్‌లో గురువారం ఉదయం నుండి భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరుగుతోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక ఆర్మీ జవాను వీరమరణం పొందారు. నిఘా వర్గాల సమాచారం ఆధారంగా.. జమ్మూకశ్మీర్ పోలీసులు ఈరోజు ఉదం పూర్‌లోని బసంత్‌గఢ్‌లో సంయుక్త ఆపరేషన్ ప్రారం భించారు. ఇరు వైపుల నుంచి భారీ కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఎన్‌కౌంటర్ ఉ ధంపూర్ లోని డూడులో జరుగు తోంది. భద్రతా దళాలు ఉగ్రవాదులను చుట్టు ముట్టాయి. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత.. జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య గత 24 గంటల్లో జరిగిన మూడవ ఎన్‌కౌంటర్ ఇది. అంతకుముందు.. కశ్మీర్ లోని కుల్గాంలో భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహ ల్గామ్ ప్రాంతంలో ఇటీవల ఉగ్రదాడి చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మంగళవారం పహల్గాంలో సైనిక దుస్తువుల్లో వచ్చిన ఉగ్రవాదులు పురుషులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. అమాయకుల ప్రాణాలు తీసి వారి ఉసురు పోసుకున్నారు. ఈ దాడుల్లో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మరికొందరు ప్రాణాలతో తప్పించుకు న్నారు. ఈ మారణహెూ మాన్ని ప్రత్యక్షంగా చూసిన మృతుల కుటుంబాల బాధ వర్ణనాతీతం. అసలైన సైని కులను చూసినా భయంతో వణికిపోతున్నారు.

# పాల్వంచ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఉగ్రవాద చర్యను ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ







**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

కాశ్మీర్ అందాలు తిలకిద్దామని వెళ్ళిన నిస్సాయులైన హిందూ పర్యాటకుల మీద ఉగ్రవాదులు రాక్షసంగా బీభత్సంగా మారణకాండ సృష్టించి కాల్పులు జరిపిన ఘటనలో అమరులైన వారి ఆత్మ శాంతి కోసం కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తూ ర్యాలీ తీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్, వర్తక సంఘం, ఆర్యవైశ్య మహాసభ, ఆధ్వర్యంలో శాస్త్రి బొమ్మ దగ్గర నుండి మున్సిపాలిటీ ఆఫీస్ రోడ్డు, గణేష్ సాయి కన్వెన్షన్ హాల్ మీదుగా సబ్ స్టేషన్ నుండి నటరాజ్ సెంటర్ నుంచి మళ్లీ శాస్త్రి బొమ్మ వద్దకు ర్యాలీ తీయడం జరిగింది. అమరవీరుల ఆత్మ శాంతి కోసం చేసిన ఈ కార్యక్రమంలో పాల్వంచ వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, పెండ్యాల రోజా లక్ష్మి, సంకా రమ, సంకా సర్వేశ్, దారా శంకర్, దారా మాధవి, ప్రసన్న లక్ష్మి, పసుమర్తి పద్మ, వంకదార ఇందిరా, దీప్తి,పెండ్యాల సతీష్ , రాజు,నాగమళ్ళ కోటి, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పెరగనున్న సిమెంటు ధరలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

ఈ ఏడాది దేశీయ మార్కెట్‌లో సిమెంట్ ధరలు పెరగనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో సిమెంట్ ధరలు 2 నుంచి 4 శాతం (రూ.15-20) మేరకు పెరిగే అవకాశం ఉన్నట్టు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ, విశ్లేషణ సంస్థ క్రిసిల్ తాజా రిపోర్టులో అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖ, గ్రామీణ హౌసింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపులు 10 శాతం పెంచిన నేపథ్యంలో సిమెంట్ రంగంలో డిమాండ్ 6.5-7.5 శాతం పెరుగుతుందని క్రిసిల్ పేర్కొంది. బడ్జెట్ కేటాయింపులతో పాటు ఈ ఏడాది రుతు పవనాలు సానుకూలంగా ఉండటం, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు స్పీడ్ అందుకుంటాయని, తద్వారా సిమెంట్ రంగం లో గిరాకీ ఊపందుకుం టుందని క్రిసిల్ తన ఇంటిలిజెన్స్ నివేదికలో వెల్లడించింది. గతేడాది నిరాశపరిచిన ఇండస్ట్రీ గత ఆర్థిక సంవత్సరం (2024-25) సిమెంట్ ఇండస్ట్రీకి అంతగా కలిసిరాలేదు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే సిమెంట్ పరిశ్రమలో వృద్ధిరేటు 4.5-5.5 శాతంగానే కొనసాగింది. దీనిని లోక్‌సభ ఎన్నికలు, భారీ వర్షాలు కారణమని చెప్పవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో ఒక దశలో ప్రముఖ కంపెనీల 50 కిలోల సిమెంట్ బస్తా రూ.300కి కూడా పడిపోయింది. ప్రసుతం కోలుకుని రూ.350 నుంచి రూ.360 మధ్య ట్రేడవుతోంది. ప్రధానంగా ప్రధానమైన 12 రాష్ట్రాలు ప్రకటించిన తమ బడ్జెట్‌ల కారణంగా దేశీయ సిమెంట్ డిమాండ్‌లో 63.65 శాతం భర్తీ చేయనున్నాయి. ఇది సిమెంట్ రంగానికి సానుకూలమని, గిరాకీ పుంజుకునేందుకు దోహదపడుతుందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ సెహుల్ భట్ చెప్పారు.




# ఇజ్రాయిల్ తూటాల కొనుగోలు చేయం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మాడ్రిడ్ : ఇజ్రాయిల్ సంస్థ నుండి తమ పోలీసు బలగాల కోసం తూటాలను కొనుగోలు చేసే ఒప్పందాన్ని స్పెయిన్ ప్రభుత్వం రద్దు చేసుకుంది. తమ సంకీర్ణ కూటమిలోని వామపక్ష భాగస్వామి నుండి ఎదురవుతున్న ఒత్తిడి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు గురువారం తెలిపాయి. ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో ఇజ్రాయిల్ విధానాలను స్పెయిన్, దీర్ఘకాలంగా, తీవ్రంగా విమర్శిస్తూ వస్తోంది. గాజాలో హమాస్‌తో ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయిల్‌కు ఆయుధాలు విక్రయించడాన్ని నిలిపివేయాలని 2023 అక్టోబరులో స్పెయిన్ నిర్ణయించింది. అలాగే ఇజ్రాయిల్ నుండి ఆయుధాలు కొనుగోలు చేయడాన్ని కూడా నిలిపివేస్తూ చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

51 వేలు దాటిన పాలస్తీనా మృతులు

కాగా గత 24గంటల్లో గాజాలో ఇజ్రాయిల్ వైమానిక దాడుల్లో 50మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. దీంతో ఇప్పటివరకు ఇజ్రాయిల్ సైనిక చర్యలో మరణించిన పాలస్తీనియన్ల సంఖ్య 51,355కి చేరిందని గాజా ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. ఇంకా అనేకమంది బాధితులు శిధిలాల కిందే చిక్కుకుని వున్నారని, సహాయక సిబ్బంది అక్కడకు వెళ్ళలేకుండా వున్నారని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

# ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలి - కార్పొరేటర్..



**నివాస్ న్యూస్ వరంగల్ ప్రతినిధి**

వరంగల్ మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ కీర్తినగర్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ పాల్గొన్నారు.. సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు నిండుతున్న నేపథ్యంలో ఎల్కతుర్తి లో నిర్వహించనున్న పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి హామీల అమలు మరిచి సామాన్య ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, తిరిగి మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలలు, మహిళలు, యువత పాల్గొన్నారు..

# పాకిస్తాన్ బందీగా భారత్ బిఎస్ఎఫ్ జవాన్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 24**

పహల్గాం ఉగ్ర దాడి ఘటనతో భారత్- పాకిస్తాన్, మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి భారత జవాన్ ను పాకిస్తాన్ బందీగా చేసుకుంది భారత్ సరిహద్దుల్లో బిఎస్ఎఫ్ జవాన్ ను పాకిస్తాన్ ఆర్మీ బంధించింది, తమ భూ భాగంలోకి ప్రవేశించాడని పాకిస్తాన్ ఆరోపించింది.. జమ్మూకాశ్మీర్లో పహల్గం ఉగ్రదాడి మరవక ముందే పాకిస్తాన్ మరో దుందు డుకు చర్యకు పాల్పడింది. భారత్ కు చెందిన ఓ జవానును పాక్ బంధీగా చేసుకుందని సమాచారం. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ కు చెందిన ఓ జవాను పాక్ సైన్యం చేతిలో బంధీ అయినట్టు భద్రతా బలగాల అధికారులు పేర్కొన్నారు. సైనికుడు తమ భూభాగం లోకి రావడం వల్లే అదుపు లోకి తీసుకున్నామని పాక్ ఆర్మీ వెల్లడించింది. అయితే పాక్ వ్యాఖ్యలను బి ఎస్ ఎఫ్ అధికారులు ఖండించారు. తమ జవాను సరిహద్దు దాటలేదని, తప్పుడు ఆరోపణలతో పాక్ సైన్యం తమ సైనికుడిని బంధీగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే తమ జవానును విడుదల చేయాలని, లేదంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. కాగా పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఏర్పడగా.. పాక్ ఇలాంటి చర్యకు పాల్పడటం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో అని మీడియాలో జోరుగా చర్చ నడుస్తుంది.



# ఉగ్రవాద దాడుల్లో మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

కావలి (నెల్లూరు జిల్లా) : కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడుల్లో మృతి చెందిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్‌రావు కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. గురువారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలోని మధుసూదన్‌రావు ఇంటికెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. మధుసూదన్‌రావు చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. టూరిస్టులకు రక్షణ కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఉగ్రవాద దాడిని ఆయన ఖండించారు. ఈ కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మూలె వెంగయ్య, మంగళ పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్‌బీ, పసుపులేటి పెంచలయ్య, సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, కెవిపిఎస్ నాయకులు జాన్, తదితరులు ఉన్నారు.

# కావలిలో మధుసూదన్ అంత్యక్రియలు : నివాళి అర్పించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్







కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి పహల్గామ్ ఉగ్రదాడిలో అశువులు బాసిన నెల్లూరుజిల్లా కావలి పట్టణ వాసి సోమిశెట్టి మధుసూదన్ రావు అంత్యక్రియలు గురువారం కావలిలో జరిగాయి. మధుసూదన్ రావు భౌతిక కాయం బుధవారం అర్ధరాత్రి శ్రీనగర్ నుండి ప్రత్యేక విమానంలో చెన్నై విమానాశ్రయానికి తీసుకురాగా అక్కడ కావలి రెవెన్యూ అధికారులు భౌతిక కాయాన్ని స్వాధీనం చేసుకుని రోడ్డు మార్గంలో కావలిలోని వారి నివాసానికి తీసుకొచ్చారు. గురువారం సాయంత్రం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు ఆనంరామ నారాయణరెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్య కుమార్, ఎమ్మెల్యేలు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలుచి మధుసూదన్ రావు మృతదేహానికి పుష్పగుచ్చాలతో నివాళి అర్పించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మృతదేహానికి నివాళి అర్పించిన అనంతరం వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ పహల్గామ్ ఘటన దురదృష్టకరమని అన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాన్ని నిర్మూలించాలని కోరారు.

# పినపల్ల కు రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు




ఆలమూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపల్ల గ్రామపంచాయతీకి రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరిలకు సంబంధించి పలు పంచాయతీలకు ఈ అవార్డులను జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అమరావతిలో గురువారం అందించారు. పేదరిక నిర్మూలన, జీవనోపాధి విభాగంలో పినపల్లకు ఈ అవార్డు దక్కింది. పంచాయతీరాజ్ రూరల్, డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ కుమార్ , పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ల చేతుల మీదుగా సర్పంచ్ సుభాష్ తో పాటు గ్రామ కార్యదర్శి షణ్ముఖ వీర్రాజు ఈ అవార్డును అందుకున్నారు. 2021 లో ప్రతిష్టాత్మంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి సుభాష్ సర్పంచ్‌గా గెలుపొందారు. అప్పటి నుంచి పినపల్ల గ్రామాభివృద్ధికి విశేష కృషిచేస్తూ వస్తున్నారు. ఇప్పటికే లక్షలాది రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లారు. యువకుడైన సుభాష్ తనకున్న రాజకీయ పరిజ్ఞానంతో పాలకులు, ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ గ్రామాభివృద్ధికి తగిన నిధులు రాబట్ట గలుగుతున్నారు. గత రెండు ఏళ్లుగా ఈ గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించి పలు సర్వే బృందాలు ఆ గ్రామం వచ్చి పరిశీలించాయి. చివరకు అభివృద్ధితో పాటు ఆ గ్రామ పరిధిలో గల ఓఎన్‌జిసి, ఫ్యాక్టరీ ద్వారా జీవనోపాధి అవకాశాలు మెరుగు పడడంతో ఆ విభాగం నుంచి ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డు రావడానికి సహకరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావుకు, ఆలమూరు ఎంపీడీవో, ఇన్చార్జి డిఎల్పిఓ ఎ.రాజుకు, ఇతర అధికారులకు, ఓఎన్‌జిసి, ఫ్యాక్టరీ యాజమాన్యానికి, గ్రామస్తులకు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

# పార్కులు పరిరక్షణ అందరి బాధ్యత



విజయనగరం టౌన్ నివాస్ న్యూస్ ప్రతినిధి పార్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కే. అప్పలరాజు అన్నారు. గురువారం స్థానిక 28వ డివిజన్ పి.ఎస్.ఆర్ కాలనీ పార్క్ నుండి ప్రారంభమైన వార్డు పర్యటనలో ఆయన పాల్గొన్నారు. కార్పొరేటర్ జాకీర్ హుస్సేన్ పలు సమస్యలను వినతి రూపంలో ఆయనకు అందజేశారు. అనంతరం డివిజన్లో పర్యటించి పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగు చొరవ చూపుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ కే. అప్పలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కమిషనర్ పల్లి నల్లనయ్య సూచనలతో ప్రతి గురువారం వార్డు పర్యటనలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా ఈరోజు 28వ డివిజన్లో పర్యటించి పలు సమస్యలు గుర్తించామన్నారు. ముఖ్యంగా పార్కుల నిర్వహణ విషయమై ఇబ్బందులను గమనించామన్నారు. వాటిని పరిష్కరించేందుకు తగు సూచనలు చేస్తామన్నారు. అలాగే కాలువల ప్రక్షాళన గూర్చి పలువురు ప్రస్తావించడం జరిగిందన్నారు. సమస్యలన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి అవి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. అలాగే కొన్ని పనులు టెండర్ దశలోనూ, మరికొన్ని పనులు నిర్మాణ దశలోనూ ఉన్నాయని తెలిపారు. సత్వరమే అన్ని పనులు పూర్తి చేసి ప్రజా వినియోగంలోకి తీసుకొస్తామని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ జాకిర్ హుస్సేన్ మాట్లాడుతూ డివిజన్లో అనేక సమస్యలను ఇప్పటికే పరిష్కరించామని కొన్ని కొన్ని సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు దృష్టిలోకి తీసుకు వెళ్ళామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో సీతారామమూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు



విజయనగరం టౌన్ :నివాస్ న్యూస్ ప్రతినిధి జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొనారు. ఈ సదర్భంగా చైర్ పర్సన్ మాటాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ఎక్కడ లేని విధముగా మన పంచాయతీ రాజ్ వ్యవస్త ఉండటం గర్వ కారణం అని అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయుటకు అధికారులు గ్రామ స్థాయిలో పంచాయతీలు కల్పించారు. ఇందులో భాగస్వామ్యములు అయిన అన్ని శాఖల ఉద్యోగుల కన్నా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ప్రజలు తో నేరుగా సంబంధాలు కలిగిన ఉద్యోగులు అని తెలుపుతూ పంచాయతీ రాజ్ దినోత్సవము సందర్భంగా వారికి అభినందనలు తెలుపు తూ ఈ సందర్భంగా కొంతమంది సర్పంచులు కు ఉద్యోగులు కు సత్కారము చేశారు. ఈ కార్యక్రమం లొ జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆర్. వెంకట్ రామన్ , విజయనగరం, జియ్యమ్మ వలస,జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు కెల్ల శ్రీనివాసరావు, మూడడ్ల.శశికళ,రేగిడిఆముదాలవలస వైస్ ఎం. పీ. పి టీ. అచ్చిమి నాయుడు గ జిల్లా పరిషత్ ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.

# ఏంటి జాన్వి ఫన్ కోసమే అలా చేస్తుందా..?



బాలీవుడ్ స్టార్ తనయ జాన్వి కపూర్ సినిమాతో ఈక్వల్ గా సోషల్ మీడియాలో తన పాపులారిటీ చూపిస్తుంది. సినిమాల లెక్క ఎలా ఉన్నా సరే సోషల్ మీడియా క్రేజ్ తోనే ఆమె అదరగొట్టేస్తుంది. అయితే జాన్వి మాత్రం రివర్స్ లో తను సోషల్ మీడియాని అసలు పట్టించుకోనని అంటుంది. జాన్వి కపూర్ ఇన్ స్టాగ్రాం లో 20 మిల్లియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. వారిని అలరించేందుకే రకరకాల ఫోటో షూట్స్ చేస్తుందేమో అనుకుంటే అసలు తను సోషల్ మీడియాని పట్టించుకోను.. తను కేవలం ఫన్ కోసమే ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేస్తానని అంటుంది. గ్లామర్ ట్రీట్ తో ఫాలోవర్స్ ని వెర్రి వాళ్లని చేస్తున్న జాన్వి ఈ ఫోటోలు కేవలం ఫన్ కోసమే అంటూ చెప్పి షాక్ ఇచ్చింది. తను ఎంత సరదాగా ఫోటోలు షేర్ చేసినా ఫాలోవర్స్ మాత్రం వాటిని చాలా సీరియస్ గా ఫాలో అవుతున్నారు. జాన్వి ప్రతి ఫోటో షూట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ వస్తున్నాయి. గ్లామర్ ఎటాక్ లో జాన్వి తన ప్రత్యేకతని చూపిస్తుంది. స్టార్ కూతురు అయ్యుండి ఇలా రెచ్చిపోతే నెటిజెన్లు దారుణంగా కామెంట్స్ చేస్తారని తెలిసినా తను అనుకున్నది చేయడంలో వెనక్కి తగ్గట్లేదు జాన్వి కపూర్. అయితే ఈ ఫోటోలు అంతా కూడా తను కావాలని కాకుండా చాలా సరదాగానే షేర్ చేస్తున్నా అని చెప్పుకొచ్చింది. రీసెంట్ గా మిలి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాన్వి ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా ఆమె నటనకు మంచి మార్కులు కొట్టేసింది. ఇక సౌత్ సినిమాల మీద జాన్వి ప్రత్యేక ఆసక్తి చూపిస్తుంది. ఛాన్స్ వస్తే తెలుగు సినిమాలో చేయాలని అనుకుంటుంది అమ్మడు. ఇక్కడ ఎన్.టి.ఆర్ తో జత కట్టాలని జాన్వి ఇంట్రెస్ట్ చూపిస్తుంది. సినిమాల్లో కన్నా జాన్వి తన ఫోటో షూట్స్ లోనే తన అందాలకు పని చెబుతుంది. గ్లామర్ షో విషయంలో తనకంటూ ఒక పర్ఫెక్ట్ స్కెచ్ ఉన్నట్టుగా జాన్వి మాటలని బట్టి అర్ధమవుతుంది. రోజు రోజుకి తన స్కిన్ తోనే ఫాలోవర్స్ ని తన బుట్టలో పడేసుకుంటున్న అమ్మడు సినిమా ఫలితాలతో సంబంధం లేకుండా తన క్రేజ్ కొనసాగిస్తుంది.

# టాలీవుడ్‌పై చాలా ఆశలు పెట్టుకుంది..!



ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌ను అని, తనకు తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి అధికంగా ఆఫర్లు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. మెగాస్టార్ చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' సినిమాలో బాస్ పార్టీ, బాలకృష్ణతో 'డాకు మహారాజ్' సినిమాలో దబిడి దిబిడి సాంగ్ చేయడం ద్వారా టాలీవుడ్‌లో మోస్ట్ పాపులర్ ఐటెం సాంగ్ హీరోయిన్‌గా ఊర్వశి రౌతేలా నిలిచింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోల సినిమాల్లో ఐటెం సాంగ్ అనగానే ఈ అమ్మడి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఊర్వశి రౌతేలా మాస్ ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చింది. ఇప్పటి వరకు తెలుగులో ఈమె చేసిన దాదాపు అన్ని సాంగ్స్ మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఎక్కువ ఆఫర్లు వస్తున్నాయి. పైగా హీరోయిన్స్ రేంజ్‌లో ఈమె పారితోషికంను అందుకోవడం కూడా కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. పారితోషికం భారీగా దక్కుతున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఐటెం సాంగ్స్ చేసేందుకు ఈమె చాలా ఆసక్తిగా ఉంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తాను టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌ను అని, తనకు తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి అధికంగా ఆఫర్లు వస్తున్నాయని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో తాను బిజీ స్టార్ అన్నట్లుగా జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గొప్ప తాను తెగ చెప్పుకుంది. చాలా మంది దర్శకులు నన్ను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి సినిమాల్లో నన్ను నటింపజేసేందుకు పోటీ పడుతున్నారంటూ కాస్త అతిగా వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఊర్వశి రౌతేలా చేసిన ఈ వ్యాఖ్యల గురించి ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. 60 డేస్ ప్లాన్! డాకు మహారాజ్ తర్వాత ఊర్వశి కొత్త సినిమాలతో వచ్చిందే లేదు. బ్లాక్ రోజ్ అనే సినిమాలో నటిస్తుంది. కానీ అది ఎప్పటికీ వస్తుంది అనే విషయమై క్లారిటీ లేదు. అయినా కూడా ఈ అమ్మడు టాలీవుడ్‌లో తనకు వచ్చే అవకాశాల గురించి, ముందు ముందు చేయబోతున్న సినిమాల గురించి చాలానే ఆశలు పెట్టుకుని ఉంది. హిందీలో ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ టాలీవుడ్ పైనే ఈమెకి మోజు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్‌గా పేరు దక్కించుకున్న ఈ అమ్మడు హీరోయిన్‌గానూ ఆఫర్లు వస్తాయేమో అనే నమ్మకంతో కనిపిస్తుంది. ముందు ముందు ఈ అమ్మడి జోరు ఏ రేంజ్‌లో ఉంటుందో చూడాలి. 2013లో సింగ్ సాబ్ ది గ్రేట్ అనే సినిమాతో బాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఈ అమ్మడు దశాబ్ద కాలంలోనే అత్యధిక సినిమాల్లో నటించి మెప్పించింది. పలు సినిమాల్లో గెస్ట్ అప్పియరెన్స్, ప్రత్యేక సాంగ్స్ చేయడం ద్వారా కూడా మరింతగా పాపులారిటీని సొంతం చేసుకుంది. తమిళ్‌లో ఈమె ది లెజెండ్ అనే సినిమాలో ముఖ్య పాత్రలో నటించింది. ఆ తర్వాత తమిళ్ నుంచి ఆఫర్లు వచ్చినా కొన్ని కారణాల వల్ల తిరస్కరించినట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి ఊర్వశి రౌతేలా హిందీ, తమిళ్, తెలుగు, బెంగాలీ భాషల్లోనూ నటించడం ద్వారా పాపులారిటీ సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం ఈమెకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో తెలుగు సినిమాలను ఎక్కువ చేయాలని ఆశ పడుతోంది.

# మమితా బైజు డిమాండ్ బాగుంది..!



ఐతే ఎవరైనా హీరోయిన్ తెలుగులో కాస్త క్రేజ్ తెచ్చుకుంటే చాలు వాళ్లకి వరుస ఆఫర్లు వస్తాయి. ప్రేమలు సక్సెస్ తో మమితాకు అలాంటి ఆఫర్లు వచ్చాయి. ప్రేమలు సినిమాతో సౌత్ లో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది క్యూట్ బ్యూటీ మమితా బైజు. దాదాపు ఏడెనిమిది ఏళ్లుగా మళయాళంలో నటిస్తూ వచ్చిన మమితా బైజు అక్కడ ఒక మోస్తారు క్రేజ్ తో కెరీర్ కొనసాగిస్తుండగా ప్రేమలు సినిమా ఎప్పుడైతే రిలీజైందో అప్పటి నుంచి అక్కడ మిగతా భాషల్లో కూడా అమ్మడి పాపులారిటీ పెరిగింది. తన క్యూట్ లుక్స్ తో యూత్ ఆడియన్స్ కి ఫేవరెట్ హీరోయిన్ అయ్యింది మమితా బైజు. ప్రేమలుతో తెలుగు యువత మనసులు కూడా గెలుచుకుంది ఈ చిన్నది. ఐతే ఎవరైనా హీరోయిన్ తెలుగులో కాస్త క్రేజ్ తెచ్చుకుంటే చాలు వాళ్లకి వరుస ఆఫర్లు వస్తాయి. ప్రేమలు సక్సెస్ తో మమితాకు అలాంటి ఆఫర్లు వచ్చాయి. కానీ అప్పటికే ఆమె తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు ఓకే చేయడం వల్ల ఇక్కడ సినిమాలు కుదరలేదు. ఐతే మమితాకు కూడా పర్సనల్ గా తెలుగు సినిమాల్లో నటించాలన్న ఆలోచన ఉందని తెలుస్తుంది.

## నివాస్ న్యూస్ సినిమా

# చూపు తిప్పుకోనివ్వని అందం.. 90ఎంఎల్ ఇచ్చినంత కిక్



తెలుగు లో 90ఎంఎల్ సినిమా తో పాటు ఛలో ప్రేమిద్దాం సినిమాలను చేసిన ముద్దుగుమ్మ నేహా సోలంకి. ఈ అమ్మడు మెల్ల మెల్లగా టాలీవుడ్ ప్రేక్షకులకు చేరువ అవుతోంది. అందమైన ఈ అమ్మడి యొక్క అందాల గురించి ఎంత మాట్లాడుకున్నా తక్కువే అన్నట్లుగా ఈ ఫోటో చూస్తుంటే అనిపిస్తుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత పీక్స్ లో ఉంది. తాజాగా ఈ ఫోటోను షేర్ చేసి తనకంటే గొప్ప అందగత్తె ఉందా అన్నట్లుగా నేహా సోలంకి ఛాలెంజ్ విసిరినట్లు గా ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ముద్దుగుమ్మ యొక్క అందం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. క్లీ వేజ్ షో తో పాటు నడుము అందం ను సైడ్ యాంగిల్ లో చూపిస్తూ మతులు పోగొడుతున్న ముద్దుగుమ్మ అందాల విందు కు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. ఈ అమ్మడి యొక్క సినిమాల విషయానికి వస్తే గూడుపుఠాణి సినిమాలో నటిస్తోంది.